

## సింగర్ చిన్మయి మీద గచ్చిబౌలి పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు

**గచ్చిబౌలి, ఫిబ్రవరి 29 ప్రభాతవార్త**

దేశాన్ని అగౌరవపరిచేలా మాట్లాడిందంటూ ప్రముఖ సింగర్ చిన్మయి శ్రీపాద మీద గచ్చిబౌలి పోలీస్ స్టేషన్‌లో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి చెందిన విద్యార్థి పిర్యాదు చేశాడు. ఓ ఛానల్‌లో టాలివుడ్ సీనియర్ నటి అన్నపూర్ణమ్మ చెప్పిన మాటలకు కౌంటర్‌గా సింగర్ చిన్మయి సోషల్ మీడియా వేదికగా ఓ వీడియోను విడుదల చేసింది. సదరు వీడియోలో భారతదేశం మీద వివాదస్పద వ్యాఖ్యలు చేయడంతో పాటు దేశంలో పుట్టడం తన ఖర్మ అంటూ వ్యాఖ్యానించింది. సింగర్ చిన్మయి వ్యాఖ్యలపై అభ్యంతరం వ్యక్తం చేసిన హెచ్‌సియు విద్యార్థి కుమార్‌సాగర్ గచ్చిబౌలి పోలీసులకు పిర్యాదు చేశాడు. దేశాన్ని అగౌరవ పరిచేలా, అనుచిత వ్యాఖ్యలు చేసిన సింగర్ చిన్మయి మీద చర్యలు తీసుకోవాలని పిర్యాదులో పేర్కొన్నారు. గచ్చిబౌలి పోలీసులు పిర్యాదును స్వీకరించి, విచారణ చేపట్టారు.

హైదరాబాద్ వార్త



# విజృంభిస్తున్న అంటువ్యాధులు

**-గొంతు వాపులతో ప్రభలుతున్న మమ్స్ -ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఎంఎంఆర్ వ్యాక్సిన్ల కొరత**



**హైదరాబాద్, ఫిబ్రవరి 29 ప్రభాతవార్త**

నగరంలో అంటువ్యాధులు విజృంభిస్తున్నాయి. ఒకరి నుండి మరొకరికి చాలా వేగంగా విస్తరిస్తున్నాయి. ముఖ్యంగా మిజిల్స్, మమ్స్, రెబెల్లా అంటువ్యాధులు పెరుగుతున్న ప్రభుత్వ చర్యలు కనిపించడం లేదు. మీజిల్స్, మమ్స్, రుబెల్లా (ఎంఎంఆర్) కోసం కంబైన్డ్ లైవ్ వ్యాక్సిన్‌ను ప్రపంచవ్యాప్తంగా పిల్లల రోగనిరోధకత కోసం విస్తృతంగా ఉపయోగిస్తున్నారు. అయితే నగరంలోని ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఎంఎంఆర్ వ్యాక్సిన్ కొరత తీవ్రంగా ఉంది. కేవలం ప్రైవేటు ఆస్పత్రుల్లోనే అందుబాటులో లభిస్తున్నాయి. ఎంఎంఆర్ కంబైన్డ్ వ్యాక్సిన్ మూడు ఇన్ఫెక్షన్‌ల కోసం పిల్లలలో ఏకకాలంలో తగిన రోగనిరోధక ప్రతిస్పందనను రేకెత్తిస్తుంది. అలాగే ప్రస్తుత రోగనిరోధక వ్యూహాల అమలును సులభతరం చేస్తుంది. అయితే ఇంత కీలకమైన ఈ వ్యాక్సిన్లు ప్రభుత్వ ఆసుపత్రుల్లో దొరకడం లేదు. దీంతో తల్లిదండ్రులు చాలా వరకు తమ పిల్లలకు ఎంఎంఆర్ వ్యాక్సిన్లు ఇవ్వకపోవడంతో మీజిల్స్, మమ్స్, రుబెల్లా కారక వైరస్ వ్యాధులు విస్తరిస్తున్నాయి. ఎంఎం ఆర్ వ్యాక్సిన్ పిల్లలకు మూడు విడతల్లో ఇస్తారు. 9నెలలు, 15 నెలలు, 5సంవత్సరాల వయసు గల పిల్లలకువిడతల వారిగా ఎంఎంఆర్ వ్యాక్సిన్ ఇస్తారు.

**మమ్స్:** మమ్స్ (గవదబిళ్ళలు) వ్యాధి వ్యాధి మిక్సో వైరస్ పరొటైడిస్ అనే వైరస్ వల్ల ఈ వ్యాధి వస్తుంది. ఇది అంటు వ్యాధి. ఈ వైరస్‌లో ఆర్‌ఎన్‌ఎ జన్యుపదార్థంగా ఉంటుంది. గవదబిళ్లల్లో చెవికి ముందు ఉండే లాలాజల గ్రంథి అయిన పెరోటిడ్ గ్రంథి వాచి నొప్పిగా ఉంటుంది. జ్వరం, తలనొప్పి, చెవినొప్పి, ఆహారం మింగడంలో కష్టంగా ఉండటం ఈ వ్యాధి లక్షణాలు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే పిట్స్, మెదడు వాపు వచ్చే ప్రమాదం ఉంది. రోగి తుమ్మడం, దగ్గడం ద్వారా వైరస్‌లు ఇతరులను వ్యాపిస్తాయి. ఎం.ఎం.ఆర్ టీకాను ఇవ్వడం ద్వారా దీన్ని రాకుండా నివారించవచ్చు. ఇది పిల్లలకు ఎక్కువగా వస్తోంది. ఒకరి నుండి మరోకరికి శరవేగంగా విస్తరిస్తోంది. మమ్స్ వ్యాధితో ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రు ల్లో ఎక్కువగా కేసులు నమోదు అవుతున్నాయి. ఈ వ్యాధి రాకుండా ఎంఎం ఆర్ అనే టీకాను ఇస్తారు. అయితే ఈ టీకా ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందుబాటులో ఉండడం లేదు.

**మీజిల్స్:** పారామిక్సో వైరస్ వల్ల మీజిల్స్ వైరస్ వస్తుంది. ఇది అంటు వ్యాధి. దగ్గు, జ్వరం, జలుబు, కళ్లు ఎరుపెక్కి నీరు కారడం మొదలైనవి ఈ వ్యాధి ప్రారంభ లక్షణాలు. దీని తర్వాత 3-7 రోజులకు ముఖంపై ఎర్రటి పూత ప్రారంభమై క్రమంగా శరీరమంతా వ్యాపిస్తుంది. ఈ పూత 4-7రోజుల వరకు ఉండి క్రమంగా తగ్గుతుంది. వ్యాధిగ్రస్తుల శరీరంపై పూత కనిపించక ముందే రోగి నుంచి దగ్గు, తుమ్ముల వల్ల వైరస్ ఇతరులకు వ్యాపిస్తుంది. మూడు సంవత్సరాల్లోపు పిల్లల్లో తరచుగా కనిపించినప్పటికీ ఏడాది వయసు నిండని వారిలో ఈవ్యాధి తీవ్రత ఎక్కువ. వ్యాధి తగ్గిన తర్వాత కూడా కొంతమంది పిల్లల్లో న్యుమోనియా, ఫిట్స్ రావడం లాంటి లక్షనాలు కలుగుతాయి. శరీరంపై దద్దుర్లు, లేదా పూత ప్రారంభమయినప్పటి నుంచి రోగిని నేరుగా ప్రత్యేక గదిలో ఉంచడం ద్వారా వ్యాధి వ్యాప్తిని అరి కట్టవచ్చు.

**రుబెల్లా:** రుబెల్లా అనే వైరస్ జలుబు, దగ్గు జ్వరం లాంటి లక్షణాలతో శరీరంలోకి ప్రవేశిస్తుంది. వ్యాధి ఎక్కువగా గర్భం ధరించిన స్త్రీలలో వస్తుంది. దీని ప్రభావంతో శిశువు పుట్టుక లోపాలను ప్రేరేపిస్తుంది. ఈ లోపాలు తీవ్రమైనవి, శాశ్వతమైనవి, పుట్టుకతో వచ్చే గుండె జబ్బులు, కంటి శుక్లం ఏర్పడటం, చెవుడు, మెంటల్ రిటార్డేషన్ వంటివి ఉంటాయి.

**వ్యాధి ప్రబలకుండా ఏం చేయాలి..**

-వ్యాధి సోకిందనే అనుమానిత వ్యక్తులను క్వారంటైన్‌లో ఉంచడం, వ్యాధి నిర్ధారణ అయితే వేరుగా గదిలో ఉంచి చికిత్స చేయడం, దగ్గినప్పుడు, తుమ్మినప్పుడు చేతిని, చేతి రుమాలును అడ్డు పెట్టుకోవడం వంటి జాగ్రత్తలు పాటించాలని వైద్యులు సూచిస్తున్నారు. అనేక మంది గుమిగూడిన ప్రదేశాలకు సాధ్యమైనంత వరకు వెళ్లకుండా ఉండటం మంచిది. కనీసం మూడు అడుగులు దూరం పాటించడం, బయటకు వెళ్లేటప్పుడు మాస్కును ధరించడం చేయాలి. వ్యాధి ప్రబలంగా ఉన్న ప్రాంతాలకు వెళ్లినప్పుడు అక్కడ ఉన్న వస్తువులను సాధ్యమైనంత వరకు తాకకుండా ఉండటం, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, చికిత్స కంటే నివారణ మేలు అనే దాన్ని పాటించ డం ద్వారా ఈ వ్యాధి రాకుండా చూసుకోవచ్చని వైద్యులు పేర్కొంటున్నారు.

**వ్యాక్సిన్లను విస్మరిస్తే ఆరోగ్యానికి చేటు**

**-డాక్టర్ ఎం.రంగయ్య, చిన్న పిల్లల వైద్యుడు**

పిల్లలకు ఇచ్చే సాధారణ టీకాలను నిర్ణీత కాలంలో ఇప్పించేందుకు చాలా మంది తల్లిదండ్రులు వెనుకడుగు వేస్తున్నారు. ముఖ్యంగా ఎంఎంఆర్ వ్యాక్సిన్ వేయించడంలో నిర్లక్ష్యం వహించడం తగదు. ఇటీవల పిల్లలు ఎక్కువగా మమ్స్ వ్యాధి బారిన పడుతున్నారు. ఎంఎంఆర్ టీకాలను పూర్తిగా విస్మరించినా, ఎక్కువ జాప్యం చేసినా పిల్లల్లో వివిధ అనారోగ్య సమస్యలు తలెత్తుతాయి. ఇతరులు తుమ్మడం, దగ్గడం ద్వారా వైరస్‌లు ఇతరులను వ్యాపిస్తాయి. జ్వరం, గొంతు వాపు వంటి లక్ష ణాలు వస్తే సకాలంలో వైద్యులను సంప్రదించాలి.



డాక్టర్ రంగయ్య

# డ్రగ్స్‌కు అడ్డుకట్టేది..!

**-నగరంలో పెరిగిపోతున్న మాదకద్రవ్యాల దందా**

**-నియంత్రణ లోపంతో రెచ్చిపోతున్న ముఠాలు**

**-డ్రగ్స్‌తో పట్టుబడినప్పుడే హడావిడి చేస్తున్న అధికారులు**



**హైదరాబాద్, ఫిబ్రవరి 29, ప్రభాతవార్త:**

గ్రేటర్ పరిధిలో మాదకద్రవ్యాలు గుప్పుమంటున్నాయి. ఇప్పటికవరకు డబ్బుకోసం వ్యాపారం చేసే వారే ఇందులో కీలకపాత్ర పోషిస్తుండేవారు. కానీ ప్రస్తుతం అందుకు బిన్నంగా పరిస్థితి చోటు చేసుకుంది. మాదకద్రవ్యాలకు అలవాటుపడిన విద్యార్థులే ఎక్కువ మంది ఈదందాలో ఉంటున్నారు. కొందరు ఈఉచ్చులో చిక్కుకొని అందులో నుండి బయటపడలేక గుట్టుగా లావాదేవీలు సాగిస్తున్నారు. పబ్బుల్లో కానీ అమ్మకాల్లో గానీ బడాబాబుల పిల్లలే ఎక్కువడా పట్టుబడుతుండటంతో అటు అధికారులు కూడా తూతూమంత్రంగా విచారణ చేసి వదిలేస్తున్నారు. దీంతో యువత కిక్కెక్కి తిరుగుతోంది. బడాబాబుల పిల్లల నుండి అడ్డాకూలీల వరకు అందరినీ డ్రగ్స్ ముఠా తన విషవలయంలో బంధింస్తోంది...ఓవైపు డ్రగ్స్ ముఠాలను నియంత్రిస్తున్నామని అధికారులు చెబుతున్నా.... అది కార్యరూపంలో మాత్రం కనిపించడంలేదు. బానిసయ్యే విద్యార్థులు, యువకుల సంఖ్య మాత్రం రోజురోజుకూ పెరిగిపోతుంది. దక్షిణాఫ్రికా, కెన్యా నైజీరియాల్లో విరివిగా లభించే కొకైన్ బ్రౌన్ షుగర్‌లను ఢిల్లీ, చెన్నై, బెంగళూర్, గోవా మీదుగా నగరానికి తీసుకువస్తున్నారు. ఏదైనా పెద్దసంఘటన జరిగినప్పుడే అధికారులు హడావిడి చేయడం ఆతర్వాత ముఠాలు రెచ్చిపోవడం నగరంలో పరిపాటిగామారింది. రాజధానిలో డ్రగ్స్ ముఠాల వెనుక ఇతర దేశస్తుల పాత్ర ఉన్నట్లు కేంద్ర ఇంటలిజెన్స్ బ్యూరో చెబుతుంది. నగరంలోని పలు ప్రాంతాల్లో వసతి ఏర్పాటు చేసుకొని విదేశాల నుండి వచ్చే సరుకును గమ్యస్థానాలకు చేర్చేకార్యక్రమం పూర్తిగా వీరే నిర్వహిస్తున్నట్లు తెలుస్తుంది. సాంకేతిక సంభాషణల ద్వారా మారక ద్రవ్యాలు కోరుకునన్న చోటికి వస్తున్నాయి. ఒకే వయసున్న విద్యార్థులు, ఒకే రంగంలో ఉన్నవ్యక్తులు, ఒకేచోట పనిచేస్తున్న ఉద్యోగులు, సినీపరిశ్రమల్లో ఉన్నవారు ఇలా భిన్నమైన వ్యక్తులు, సంస్థలకు పాకుతోంది. గత పదేండ్లలో పోలిస్తే డ్రగ్స్ వాడకందార్ల సంఖ్య రోజురోజుకూ పెరిగిపోతుంది.

ప్రతియోటా నమోదవుతున్న కేసుల ఆధారంగా డ్రగ్స్ సరఫరా విపరీతంగా పెరిగిపోయిందని గుర్తించిన పోలీసులు ఈదందాకు శాశ్వతంగా అడ్డుకట్ట వేయాలని వివిద రకాల ప్రయత్నాలు చేస్తున్నారు. రెండేళ్లుగా పలువురిని అరెస్ట్ చేసి కోట్ల రూపాయల విలువ చేసే డ్రగ్స్ స్వాధీనం చేసుకోవడంతో సరఫరాదారులు పంతా మార్చారు. సోషల్‌మీడియా ద్వారా వ్యవహారం సాగిస్తూ అనుమానం రాకుండా వివిధ పేర్లతో కోడ్‌భాషల్ ఎవరికి కావాలి..ఎంతమోతాదు..ఎక్కడికి డెలివరీ చేయాలనే అంశాలన్నింటినీ కోడ్‌లోనే కొనసాగిస్తున్నారు. హైదరాబాద్‌లో చిన్నచిన్న ఏజెంట్లతో సరఫరా సాగిస్తుండగా పెద్దపెద్దడీలర్లు, ఢిల్లీ, ముంబై, బెంగళూరు కేంద్రంగా పనిచేస్తున్న ఆధారాలు గతంలో పోలీసులకు లభించాయి.

**ఒకరిద్వారా మరొకరికి ..**

సాంకేతిక సంభాషణల ద్వారా మారక ద్రవ్యాలు కోరుకునన్న చోటికి వస్తున్నాయి. ఒకే వయసున్న విద్యార్థులు, ఒకే రంగంలో ఉన్నవ్యక్తులు, ఒకేచో

ట పనిచేస్తున్న ఉద్యోగులు, సినీపరిశ్రమల్లో ఉన్నవారు ఇలా భిన్నమైన వ్యక్తులు, సంస్థలకు పాకుతోంది. గత పదేండ్లలో పోలిస్తే డ్రగ్స్ వాడకందార్ల సంఖ్య రోజురోజుకూ పెరిగిపోతుంది. కెన్యను్లు, నైజీరియన్లు కొందరు ఇక్కడ డ్రగ్స్ వినియోగం పెరిగే అవకాశం ఉన్నట్లుగా భావించి ఇక్కడికి చేరుకున్నారు. తొలుత సినీపరిశ్రమలో కొందరు వ్యక్తులను పరిచయం చేసుకుని తరుచూ షూ టింగ్‌లకు వెళ్ళేవారిని గుర్తించి వారికి మాదక ద్రవ్యాలు సరఫరా చేశారు. రెండు మూడేళ్ల నుండి శివార్లలో కొన్ని రిసార్టులు ప్రత్యేకించి సాఫ్ట్ వేర్ ఇంజనీర్ల పార్టీల్లో డ్రగ్స్ సర్వసాధారణమైంది. ఈవెంట్ మేనేజర్లు డీజేలు భారీ స్థాయిల్లో సంగీత కార్యరకమాలు ఇతర కార్యక్రమాలు నిర్వహించే కొందరు ఈవెంట్ మేనేజర్లు డ్రమ్స్ జాకీలను ఎంచుకుంటున్నారు. మాదక ద్రవ్యాల వినియోగం పెరిగాక డ్రగ్స్ వ్యాపారులు కొందరు నైజీరియన్లను వినియోగదారులకు పరిచయం చేసి తరుచూ వేడుకలు నిర్వహించడం, కొన్ని పబ్బులకు కమీష న్ పద్దతిలో సరఫరా చేయడం ద్వారా డ్రగ్స్ వినియోగాన్ని పెంచి తద్వారా కోట్ల రూపాయలు ఆర్జిస్తునారు.

## వందశాత ఆస్థి పన్ను వసూలు చేయాలి : కమిషనర్



ఆస్థిపన్ను వసూళ్లపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష జరుపుతున్న కమీషనర్ శరత్‌చంద్ర.

**నార్సింగి, ఫిబ్రవరి 29 ప్రభాతవార్త :**

బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ పరిధిలో ఈ ఆర్థిక సంవత్సరం 100.శాతం ఆస్థి పన్ను వసూలు చేయాలని కమీషనర్ శరత్‌చంద్ర పేర్కొన్నారు. గురువారం కార్పోరేషన్ కార్యాలయంలో ఆస్థిపనుప్న వసూళ్లపై మేనేజర్, ఆర్.ఓలు, బిల్ కలెక్టర్లతో కమీషనర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఒక్కొక్కరిని లేపి ఆస్థి పన్నుల వసూళ్లలో వందశాతానికి ఇంకెంత దూరంలో ఉన్నారు? ఎప్పటిలోగా పూర్తి చేస్తారు? పని చేయని వారిపై కఠినమైన చర్యలుంటాయని హెచ్చరించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ ఎవరికి అప్పగించిన పనులను వారు సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. మరో 25.రోజుల సమయంలో 100.శాతం వసూళ్లు చేయాలని తెలిపారు. అప్పగించిన పనిని చేసిన వారికి ప్రత్యేక గుర్తింపు నిస్తామని, సీనియర్లు అయినా పని చేయకపోతే శాఖ పరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం పన్ను బకాయిలపై ఉన్న అపరాద రుసుంపై 90.శాతం రాయతీని ఇచ్చిందని, ఈ అవకాశంను ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. బిల్ కలెక్టర్లు ఈ విషయంను మొండి బకాయిదారులకు తెలియజేసి పన్నులు వసూలు చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో డిఇ యాదయ్య, మేనేజర్ వేణుగోపాల్‌రెడ్డి, బిల్ కలెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## శ్మశాన వాటికలో శిశువును వదిలి వెళ్లిన గుర్తు తెలియని వ్యక్తులు

**సైదాబాద్, ఫిబ్రవరి 29 ప్రభాతవార్త:**

అప్పుడే పుట్టిన మగ శిశువును గుర్తు తెలియని వ్యక్తులు వదిలి వెళ్లిన సంఘటన మాదన్నపేట పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిం ది. వివరాలు ఇలా ఉన్నాయి. చంచల్‌గూడ స్మశాన వాటికలో గుర్తుతెలియని వ్యక్తులు అప్పు డే పుట్టిన మగ శిశువును వదిలి వెళ్లారు. స్మశాన వాటికలో శిశువును గమనించిన స్థానికులు మాదన్నపేట పోలీసులకు సమాచారం అం దించారు. దీంతో పోలీసులు అక్కడకు చేరుకుని శిశువును వెంటనే మలక్‌పేట ప్రభుత్వ అసుపత్రికి తరలించారు. అనంతరంన నీలోఫర్ అసుపత్రికి శిశువు ను తరలించారు. కాగా గుర్తు తెలియని మహిళలు శిశువును స్మశానవాటికలో వదిలి వెళ్లినట్లుగా స్థానికులు పోలీసులకు చెప్పినట్లుగా తెలుస్తుంది. సిసి పుటే జీల అధారంగా పోలీసులు వివరాలు సేకరిస్తున్నారు.

## ప్రపంచ నగరాల శిఖరాగ్ర సదస్సుకు -మేయర్ విజయలక్ష్మీకి ఆహ్వానం



మేయర్ విజయలక్ష్మీతో సింగపూర్ ప్రతినిధులు

**హైదరాబాద్, ఫిబ్రవరి 29, ప్రభాతవార్త:**

సింగపూర్‌లో 2024 జూన్ 2 నుంచి 4వరకు జరగనున్న 9వ ప్రపంచ నగరాల సదస్సులో హైదరాబాద్ నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మీకి ఆహ్వానం అందించింది. ఈమేరకు గురువారం సింగపూర్ కౌన్సిల్ జనరల్ ఎడ్గర్‌పాంగ్ తన ప్రతినిధి బృందంతో కలిసి మేయర్‌ను ఆహ్వానించారు. నివాసయోగ్యమైన ,స్థిరమైన నగర పరిష్కరించడానికి ,ఇంటిగ్రేటెడ్ అర్బన్ సొల్యూషన్స్ పంచుకోవడానికి కొత్తభాగస్వామ్యాలను రూపొందించడానికి మేయర్లు, వ్యాపారవేత్తలు, పట్టణ నిపుణులతో ఈప్రపంచ నగరాల సదస్సు (డబ్ల్యూసిఎస్) ఒక వేదికగా ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈవేదికలో లివబుల్ అండ్ సస్టైనబుల్ సిటీస్, రిజివేషన్, రీఇన్వెంట్, రీఇమేజిన్, అంశాలపై మేయర్లు, బిజినెస్ లీడర్‌లు, పట్టణ నిపుణులతో స్మార్ట్, పునరుత్పత్తి నగరాలను సాధించడానికి గల అవకాశాలు, స్మార్ట్ సిటీల లక్ష్యసాధనకు సొల్యూషన్స్, ప్రస్తుతం భవిష్యత్‌లో అందిరికీ మంచి నగర జీవితాన్ని అందించడంపై చర్చించడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో సింగపూర్ వైస్ కౌన్సిల్ మిస్ నికొల్ చెన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆస్తి పన్ను వివాదాల పరిష్కారానికి “ప్రాపర్టీ టాక్స్ పరిష్కారమ్స్ ” వేదిక

**-మార్చి 3నుంచి 31 వరకు ప్రతి ఆదివారం నిర్వాహణ**

**హైదరాబాద్, ఫిబ్రవరి 29, ప్రభాతవార్త:**




ఆస్తి పన్ను చెల్లింపు, వివాదాలకు సంబంధించి నగర పౌరులకు ప్రత్యేక అవకాశం కల్పిస్తున్నట్లు జిహెచ్ఎంసి వెల్లడించింది. ప్రాపర్టీ టాక్స్ పరిష్కారమ్స్ (పిటిపి) పేరుతో సర్కిల్ కార్యాలయా ల్లో మార్చి 3నుంచి 31 వరకు ప్రతి ఆదివారం ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వ హిస్తున్నట్లు జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్‌రాస్ తెలిపారు. ఉదయం 9గం టల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు నిర్వహించే పిటిపిలో ఆస్తిపన్నుల మదింపు, చెల్లింపు, కోర్టు వివాదాలు సహా ఇతర పన్నులకు సంబంధించిన సమస్యలను పరిష్కరించవచ్చని వివరించారు.

# గోపన్‌పల్లి పెద్దచెరువులో అక్రమ నిర్మాణాల కూల్చివేత

**-రెవెన్యూ సిబ్బందిపై దాడికి యత్నించిన అక్రమణదారులు**

**గచ్చిబౌలి, ఫిబ్రవరి 29 ప్రభాతవార్త**

గోపన్‌పల్లి చిన్నపెద్ద చెరువు స్థలాన్ని ఆక్రమంచి, చెరువును పూడ్చి చేపట్టిన అక్రమ నిర్మాణాలను రెవెన్యూ సిబ్బంది గురువారం కూల్చివేశారు. శేరిలింగంపల్లి రెవెన్యూ, జీహెచ్ఎంసీ, ఇరిగేషన్ శాఖల అధికారులు సిబ్బంది చెరువును పూడ్చి నిర్మిస్తున్న అక్రమ నిర్మాణాలను జెసిబితో నేలమట్టం చేశారు. కాగా అక్రమిత నిర్మాణాలను నేలమట్టం చేసే క్రమంలో చెరువు ఆక్రమణదారులు రెవెన్యూ సిబ్బందిపై దాడికి యత్నించడంతో తీవ్ర ఉద్రిక్తత ఏర్పడింది. దీంతో పోలీసు బందోబస్తు మధ్య అక్రమ నిర్మాణాలను సిబ్బంది తొలగించారు. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి... శేరిలింగంపల్లి మండల పరిధిలోని గోపన్‌పల్లి గ్రామ రెవెన్యూ సర్వే నెంబరు 33/ఏలో 27.26 ఎకరాల విస్తీర్ణంలో విస్తరించి ఉంది. నాడు పంటపొలాలకు నీరందించిన ఈ చెరువు నేడు చుట్టు ప్రక్కల ప్రాంతాల భూగర్భ జలాలను కాపాడుతుంది. కాగా గతకొన్ని రోజులుగా ఈ చెరువును ఆక్రమించి అక్రమ నిర్మాణాలు పెరిగిపోయాయి. చెరువు శిఖం స్థలంతో పాటు చెరువు స్థలాన్ని మట్టి, బండరాళ్లతో పూడ్చివేసి నిర్మాణాలు చేపట్టారు. గతంలో చెరువు చుట్టూ వాకింగ్ ట్రాక్, ఫెన్సింగ్ ఏర్పాటు చేయగా, ఫెన్సింగ్ తొలగించి అక్రమణదారులు నిర్మాణాలు చేపట్టారు. గోపన్‌పల్లి శ్మశానవాటిక వైపు వెళ్లే దారికి ఆనుకొని చెరువు ఫెన్సింగ్‌ను తొలగించిన ఆక్రమణదారులు రేకుల గదుల నిర్మాణం చేపట్టారు. ఓ వ్యక్తి ఏకంగా చెరువు స్థలంలో మూడంతస్థుల భవన నిర్మాణం సైతం చేపడుతున్నాడు. దీంతో పాటు ముప్పా నిర్మాణ సంస్థ పక్కన ఉన్న ఎల్లమ్మతల్లి దేవాలయానికి ఆనుకొని చెరువు స్థలంలో షెడ్లు నిర్మించి, వ్యాపార కార్యక్రమాలు చేపట్టసాగారు. ఈ విషయమై సమాచారం అందుకున్న రెవెన్యూ, ఇరిగేషన్, జీహెచ్ఎంసీ అధికారులు గురువారం కూల్చివేతలు చేపట్టారు. చెరువును పూడ్చి నిర్మించిన 6 రేకుల గదులతో పాటు 3షెడ్లు, ఓ నిర్మాణంలో ఉన్న భవన గోడలను జెసిబితో కూల్చివేశారు. కాగా కూల్చివేసేందుకు వచ్చిన రెవెన్యూ సిబ్బంది మీద ఆక్రమణదారులు దాడికి యత్నించారు. చెరువును ఆక్రమించి నిర్మాణం చేపట్టిన ఓ వ్యక్తి రెవెన్యూ సిబ్బందిపైకి కర్రతో కొట్టేందుకు రావడంతో అధికారులు పోలీసులకు సమాచారం అందించారు. సంఘటనా స్థలికి పోలీసులు చేరుకోగా, పోలీసు బందోబస్తు మధ్య నిర్మాణాలను తొలగించారు. కూల్చివేతల్లో ఇరిగేషన్ ఎఈ నాగరాజు, మండల రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ రాములతో పాటు టౌన్‌ప్లానింగ్ సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు.



పెద్దచెరువు ఆక్రమణలను కూల్చివేస్తున్న అధికారులు

## ఎన్నికల నిర్వహణలో సెక్టోరల్ అధికారుల పాత్ర కీలకం : జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్ రోస్

**హైదరాబాద్, ఫిబ్రవరి 29, ప్రభాతవార్త:** ఎన్నికల నిర్వాహణలో సెక్టోరల్ అధికారులు క్రియాశీలక పాత్ర పోషించాలల్సి ఉంటుందని జిల్లా ఎన్నికల అధికారి, జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్‌రోస్ అన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా గురువారం బంజారాహిల్స్ సేవాలాల్ బంజారా భవన్‌లో ఎఇననకల సెక్టోరల్ అధికారులకు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈసందర్భంగా సెక్టోరల్ అధికారులు నిర్వహించాలల్సిన విధులు, బాధ్యతలు, పరిశీలించాల్సిన విషయాలపై అంశాల వారీగా పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా క్షుణ్ణంగా అవగాహన కల్పించారు. ఎన్నికల సంఘం నియమనిబంధనలకు లోబడి నిర్వర్తించాల్సిన విధుల గురించి తెలియజేస్తూ రూపొందించిన హ్యాండ్‌బుక్‌ను అందజేశారు. ఈసందర్భంగా ఎన్నికల అధికారి రోనాల్డ్‌రోస్ మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో ప్రతి పోలింగ్ కేంద్రం పరిధిలో నెలకొన్ని ఉన్న పరిస్థితులను ముందుగానే గమనించాలన్నారు. ఇదివరకు పనిచేసాం అనే భావనతో విధులను ఎంతమాత్రం తేలికగా తీసుకోకూడదని, ప్రతిఅంశంపై స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఎన్నికల కమిషన్ ఎప్పటికప్పుడు నియమ నిబంధనలు మార్పు చేస్తుందని విధుల పట్ల అలసత్వాన్ని ప్రదర్శిస్తే వారిపై చర్యలు తప్పవన్నారు. అలాగే శిక్షణా తరగతులను హాజరుకాని వారిపై షోకాజ్ నోటీసులు జారీ చేస్తామన్నారు. సెక్టోరల్ అధికారులు పారదర్శకంగా నిబంధనల మేరకు విధులు నిర్వర్తించాలని తమపరిధిలోని అన్ని పోలింగ్ కేంద్రాలను సందర్శించాలని అన్నారు. ఓటర్లను ప్రభావితం చేసే వారిపై నిఘా పెట్టి ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలన్నారు. పోలీస్ అధికారులు, సెక్టోరల్ అధికారులు సమన్వయంతో పనిచేయాలని మేయర్ సూచించారు.



శిక్షణా కార్యక్రమంలో మాట్లాడుతున్న రోనాల్డ్‌రోస్

**ఓటర్లు స్వేచ్ఛగా ఓటు వేయాలి: సిపి శ్రీనివాస్‌రెడ్డి**

ఓటర్లు స్వేచ్ఛగా ఓటు వేయాలని నగర పోలీస్ కమిషర్ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. స్వేచ్ఛాయుత వాతావరణంలో ఓటర్లు తమ ఓటుహక్కు వినియోగించుకునేలాచూడాలని, ముఖ్యంగా వల్నరబులిటి మ్యాపింగ్ చేయాలని సూచించారు. ఎన్నికలల్లో ఓటర్లను వివిధ రకాలుగా ప్రభావితం చేసే అవకాశాలు ఉన్నందున కట్టుదిట్టమైన నిఘా ఉంచాలన్నారు. క్షేత్రస్థాయిలో పోలింగ్ కేంద్రాల పరిధిలో ప్రాంతాలను సందర్శిస్తూ వాస్తవ పరిస్థితులను తెలుసుకోవాలన్నారు. పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించడానికి సమన్వయంతో పనిచేయాలని కోరారు. అనంతరం సెక్టోరల్ అధికారులకు ఈవిఎంల నిర్వాహణపై అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్‌దురిశెట్టి, అదనపు కమిషనర్ వెంకటేష్ దోత్రే, అదనపు కలెక్టర్ హేమంత్ కేశవ్‌పాటిల్, అడిషనల్ సిపి విక్రంసింగ్ మాన్, ఈవిడిఎం డైరెక్టర్ ప్రకాశ్ రెడ్డి, జోనల్ కమిషనర్లు ఏసిపిలు, సెక్టార్ అధికారులు పాల్గొన్నారు.

## ఆసక్తి ఉన్న రంగాల్లో రాణించేందుకు విద్యార్థులు కృషి చేయాలి : గ్రెగ్ సెమెంజా


విద్యార్థులతో నోబెల్ బహుమతి గ్రహిత డాక్టర్ గ్రెగ్ సెమెంజా

**నాచారం, ఫిబ్రవరి 29 ప్రభాతవార్త:** విద్యార్థులు ఆసక్తి ఉన్న రంగాల్లో రాణించేందుకు కృషి చేయాలని ప్రణాళికతో చదువుకోవాలని నోబెల్ బహుమతి గ్రహిత డాక్టర్ గ్రెగ్ సెమెంజా పేర్కొన్నారు. పల్లవి అంతర్జాతీయ పాఠశాలలో జాతీయ విజ్ఞాన దినోత్సవం సందర్భంగా 10వ తరగతి విద్యార్థులకు గీతం విశ్వవిద్యాలయంకు వెళ్లి అక్కడున్న వివిధ సైన్స్ అంశాలపై అవగాహణ కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నోబెల్ బహుమతి గ్రహిత డాక్టర్ గ్రెగ్ సెమెంజా పాల్గొని విద్యార్థులతో మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా సైన్స్ రంగాల్లో ఎన్నో అవకాశాలున్నాయని తెలిపారు. కణాలు ఆక్సిజన్ లభ్యతను ఎలా గ్రహించి స్వీకరించాలో తాను కనుగొన్నానని అందుకోసం తనకు నోబెల్‌బహుమతిని అందుకున్నానని పేర్కొన్నారు. అనంతరం ఆయన హెచ్ఐఎఫ్ ప్రోటీలను వ్యక్తీకరించే జన్యు శ్రేణుల గురించి అవగాహణ కల్పించారు. సైన్స్‌లో విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు చక్కగా సమాదాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

## ఉప్పల్ సర్వే ఆప్ ఇండియాలో ఘనంగా జాతీయ సైన్స్ డే వేడుకలు


సైన్స్‌డే వేడుకల్లో పాల్గొన్న ఐఎఎస్ అధికారి హితేష్‌కుమార్, ఎస్.కె.సిన్హా, ప్రదీప్‌గుప్త, డా.ఎం.కె.స్టాలిన్, ఎస్‌వి.సింగ్ తదితరులు

**ఉప్పల్, ఫిబ్రవరి 29 ప్రభాతవార్త :** ఉప్పల్‌లోని సర్వే ఆఫ్ ఇండియాలో జాతీయ సైన్స్‌డే వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమానికి దక్షిణ మధ్య రైల్వే చీఫ్ బ్రిడ్జ్ ఆఫీసర్ ఎస్.జి. ప్రదీప్ గుప్త ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి డిఎస్‌జి ఎం.కె.స్టాలిన్, చైర్మన్ ఎస్‌వి.సింగ్, డిఎస్‌జి వరుణకుమార్, పంకజ్ మిశ్రా, ఎస్‌పిజి డైరెక్టర్ మల్లిక్, పలువురు సీనియర్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రదీప్‌గుప్త మాట్లాడుతూ సర్ సి.వి.రామన్ ఎఫెక్ట్ ప్రకారం ప్రతి ఏడాది జాతీయ సైన్స్ వేడుకలు చేసుకుంటారని తెలిపారు. 1986లో ఫిబ్రవరి 28న జాతీయ సైన్స్‌డేగా ఎన్ఎస్‌డి ప్రకటించిందని తెలిపారు. ఆయనకు 1930లో నోబుల్ బహుమతి ప్రకటించారని తెలిపారు. సైన్స్ విభాగం, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖతో అనుబంధం ఉన్న శాస్త్రీయ సంస్థలు, పరిశోధన ప్రయోగశాలలు స్వయం ప్రతిపత్తమైన శాస్త్రీయ సంస్థల్లో వేడుకలు చేసుకుంటారని తెలిపారు. జాతీయ సైన్స్‌డే దీమ్ విక్షిత్ భారత్ అభివృద్ధి చెందిన దేశంగా పురోభివృద్ధి చెందేందుకు మరింత పరిశోధనలు జరుగాలని కోరారు. పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించడం, వారికి చేయూత అందించడం ద్వారా స్వదేశీ పరిజ్ఞానాన్ని అభివృద్ధి చేయడంపై శాస్త్రవేత్తలు దృష్టి పెట్టాలని సూచించారు. సర్వే ఆఫ్ ఇండియాలో జాతీయ మ్యాపింగ్ ఏజెన్సీ మరియు టెక్నాలజీ ఇతర రంగాల కార్యకలాపాలు నిర్వహిస్తుందని తెలిపారు. జియో స్పేషియల్ పరిశ్రమలు మరింత అభివృద్ధి చెందాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రదర్శనలకు నగరంలోని వివిధ ప్రాంతాలనుంచి 855మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు సర్వే ఆఫ్ ఇండియా ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీయాలి : ప్రిన్సిపల్ మల్లేష్


విద్యార్థులు ప్రదర్శించిన అంశాలను తిలకిస్తున్న ప్రిన్సిపల్ మల్లేష్, ఉపాధ్యాయులు

**హైదరాబాద్, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త :** విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీయడానికి సైన్స్ ఫెయిర్ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని ప్రిన్సిపల్ గునగంటి మల్లేష్‌గౌడ్ పేర్కొన్నారు. మీర్‌పేట్ మున్సిపాలిటీ జిల్లెలగూడ గాయత్రినగర్‌లోని బ్రిలియంట్ గ్రామర్ హైస్కూల్‌లో నిర్వహించిన సైన్స్ ఫెయిర్ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మల్లేష్‌గౌడ్ మాట్లాడుతూ విద్యార్థులకు తమ నైపుణ్యాన్ని ప్రదర్శించేందుకు శాస్త్ర సాంకేతిక పరిశోధనలు ఎంతో ఉపయోగపడుతాయన్నారు. విద్యార్థులకు విద్యతోపాటు శాస్త్ర సాంకేతిక తదితర రంగాలపై అవగాహన కల్పిస్తున్నామని ఇటువంటి కార్యక్రమాలను నిర్వహించడంతో విద్యార్థులకు అన్ని అంశాలపై అవగాహన కల్పిస్తున్నామ న్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు రూపొందించిన ప్రదర్శనలు తిలకించి విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఆధునిక సాంకేతక పరిజ్ఞానంతో ఉన్నత శిఖరాలను చేరుకోవాలి : ప్రిన్సిపల్ దిలీప్‌రెడ్డి


విద్యార్థులు ప్రదర్శించిన అంశాలను తిలకిస్తున్న ప్రిన్సిపల్ దిలీప్‌రెడ్డి

**మలక్‌పేట, ఫిబ్రవరి 29 ప్రభాతవార్త:** ఆధునిక సాంకేతక పరిజ్ఞానంతో ఉన్నత శిఖరాలను చేరుకోవాలని శ్రీ సాయి డిగ్రీ, పిజి కళాశాల ప్రిన్సిపల్ దిలీప్ రెడ్డి పేర్కొన్నారు. కళాశాల ఆవరణలో ఘనంగా నిర్వహించిన వైజ్ఞానిక ప్రదర్శన అన్వేష్-24 కార్యక్రమంలో బయో డిగ్రేడబుల్ వేస్ట్, మష్‌రూమ్ ప్రొడక్షన్, వేస్ట్ వాటర్ ట్రీట్‌మెంట్, జల్ ఎలక్ట్రో ఫోరసిస్ తదితర అంశాలు విద్యార్థులను ఎంతగానో ఆకట్టుకున్నారు. అదేవిధంగా పోస్టర్ ప్రజంటేషన్, పవర్ పాయింట్ ప్రజంటేషన్, వర్కింగ్, నాన్ వర్కింగ్ మోడల్స్‌ను ప్రదర్శించారు. ఈ సందర ్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ విద్యార్థులలో దాగిఉన్న సృజనాత్మకతను వెలికితీయడానికి వైజ్ఞానిక ప్రదర్శనలు దోహదపడతాయన్నారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను అందజేసారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ శ్రీనివాసచార్యులు, సుష్మకీర్తి, మౌనిక, షర్మిళ, శేఖర్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, అనురాధ, నజీర్ పాల్గొన్నారు.

## రేవంత్‌రెడ్డి సహకారంతో ప్రత్యేక నిధుల కోసం కృషి చేస్తా : తీగల కృష్ణారెడ్డి


కార్పొరేటర్లతో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి

**సరూర్‌నగర్, ఫిబ్రవరి 29 ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సహకారంతో మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌కు ప్రత్యేక నిధులు తేవడానికి కృషి చేస్తానని మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి అన్నారు. మీర్‌పేట్ మేడిబావిలోని తన క్యాంపు కార్యాలయానికి గురువారం కార్పొరేషన్‌కు చెందిన పలువురు కాంగ్రెస్ కార్పొరేటర్లు, మహిళా కార్పొరేటర్ల భర్తలు కృష్ణారెడ్డిని కలిసారు. ఈ సందర్భంగా ఆయనను సన్మానించి కాంగ్రెస్ పార్టీలో చేరడాన్ని స్వాగతిస్తున్నట్లు తెలిపారు. అనంతరం టికెఆర్ మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధికోసం పార్టీలకు అతీతంగా అందరూ ముందుకు వచ్చి రేవంత్‌రెడ్డి నాయకత్వాన్ని బలపరచాలని కోరారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన పేదలకు అందే విధంగా కృషి చేద్దామని ఆయన పిలుపునిచ్చారు. అయితే మీర్‌పేట్ కార్పొరేషన్‌లో సమస్యలను కార్పొరేటర్లు ప్రస్తావించగా స్పందించిన ఆయన త్వరలో రేవంత్‌రెడ్డిని కలిసి కార్పొరేషన్‌కు ప్రత్యేక నిధులు విడుదల చేయాలని కోరతానని వెల్లడించారు. తీగలను కలిసిన వారిలో కార్పొరేటర్లు గజ్జెల రాంచందర్, వేముల నర్సింహ, ఎడ్ల మల్లేష్ ముదిరాజ్, మొక్క నరేంద్రకుమార్, కార్పొరేటర్ల భర్తలు అక్కి ఈశ్వర్‌గౌడ్ మాధవి, జిల్లెల ప్రభాకర్‌రెడ్డి అరుణలతో పాటు 29వ డివిజన్‌కు చెందిన రాత్లావత్ రవినాయక్ నీల తదితరులు ఉన్నారు.

## నాగోల్ గణేష్‌నగర్ కాలనీలో ఘనంగా ఆంజనేయస్వామి, నవగ్రహాల ప్రతిష్టాపన

**ఎల్.బి.నగర్, ఫిబ్రవరి 29 ప్రభాతవార్త:** నాగోల్ గణేష్‌నగర్ కాలనీలో శ్రీలక్ష్మీ గణపతి దుర్గభవాని సమేత మల్లికార్జునస్వామి వారి ఆలయంలో ప్రథమ వార్షిక బ్రహ్మోత్సవం సందర్భంగా ఆంజనేయస్వామి, నవగ్రహాల విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. విగ్రహాల ప్రతిష్టాపన కార్యక్రమంలో రాష్ట్ర పర్యాటకశాఖ అభివృద్ధి మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్‌గుప్త పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాగోల్ కార్పొరేటర్ చింతల అరుణసురేందర్‌యాదవ్, మధుసుధన్‌రెడ్డి, గణేష్ నగర్ కాలనీ ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టికల్ 370 రద్దు ఒక చరిత్ర : కొమరయ్య


సినిమా థియేటర్ వద్ద వీక్షకులు

**ఎల్.బి.నగర్, ఫిబ్రవరి 29 ప్రభాతవార్త:** ఆర్టికల్ 370 రద్దు దేశ చరిత్రలోనే అత్యంత కీలక ఘట్టం అని ఢిల్లీ పబ్లిక్ స్కూల్స్, పల్లవి స్కూల్స్ అధినేత మల్క కొమరయ్య పేర్కొన్నారు. ఇటీవలి కాలంలో ఆర్టికల్ 370 పేరిట ప్రత్యేక సినిమా విడుదలయ్యింది. కొత్తపేటలోని శాలిని, శివాని థియేటర్లో ఆర్టికల్ 370 సినిమాను ఉచితంగా చూసేలా మల్కా కొమురయ్య ఏర్పాట్లు చేశారు. సుమారు 400మంది సినిమాను చూశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసలు ఆర్టికల్ 370 అంటే ఏమిటి, ఎందుకు రద్దు చేయాల్సి వచ్చింది, రద్దు చేసిన తర్వాత ఇప్పుడు అక్కడి పరిస్థితుల్లో ఏమైనా మార్పు వచ్చిందా అనే తదితర అంశాలపై నేటి తరానికి అవగాహన కల్పించాలని ఉచితంగా సినిమా చూపిస్తున్నామన్నారు. ఈ ఆర్టికల్ కశ్మీర్‌ఉగ్రవాదానికి అడ్డాగా మారిందని, అక్కడి ప్రజల జీవితాలు ఛిన్నాభిన్నమయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధాని మోదీ నాయకత్వంలోని కేంద్రం ఇచ్చిన మాటకు కట్టు బడి 370 ఆర్టికల్‌ను రద్దు చేశారని, వికసిత్ భారత్ లక్ష్యంగా ముందుకు సాగుతున్న మోదీని మరోసారి గెలిపించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. రాబోయే ఎన్నికల్లో భాజపాకు మద్దతు తెలిపాలిని కోరారు.

## చాదర్‌ఘాట్ ఇన్‌స్పెక్టర్‌గా సైదులు బాధ్యతలు


ఇన్‌స్పెక్టర్ సైదులును సన్మానిస్తున్న నర్సింగ్ తదితరులు

**మలక్‌పేట, ఫిబ్రవరి 29 ప్రభాతవార్త:** చాదర్‌ఘాట్ ఇన్‌స్పెక్టర్‌గా సంధ్యాల సైదులు పదవీబాధ్యతలు చేపట్టారు. ఇటీవల జరిగిన బదిలీలలో చాదర్‌ఘాట్ ఇన్‌స్పెక్టర్‌గా ఉన ్న వై.ప్రకాష్‌రెడ్డిని బదిలీ చేయగా ఆయన స్థానంలో బాధ్యత లు ఇన్‌స్పెక్టర్ సైదులును బిఆర్ఎస్ నాయకులు పగిళ్ల నర్సింగ్‌తో పాటు తదితరులు కలిసి ఆయనను కలిసి పుష్పగుచ్చాలను అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతలు కాపాడడమే పోలీసుల కర్తవ్యమన్నారు. ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండాలని సూచించారు.

## స్టీల్ బ్రిడ్జి పనులను పరిశీలించిన జిహెచ్ఎంసి కమీషనర్ రోనాల్డ్ రాస్

**సైదాబాద్, ఫిబ్రవరి 29 ప్రభాతవార్త:** సైదాబాద్ మెయిన్ రోడ్డుపై నిర్మాణంలో ఉన్న స్టీల్ బ్రిడ్జి పనులను జిహెచ్ఎంసి కమీషనర్ రోనాల్డ్ రాస్ గురువారం పరిశీలించారు. పనుల పురోగతి గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. కాగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కొత్తకాపు రవీందర్‌రెడ్డి, కుర్మగూడ మాజీ కార్పొరేటర్ కూసూరు సహదేవ్ యాదవ్‌లు మీడియాతో మాట్లాడుతూ మెయిన్ రోడ్డుపై ఉన్న హనుమాన్ దేవాలయంపై నుంచి స్టీల్ బ్రిడ్జి నిర్మాణాన్ని చేపడితే భక్తులతో కలిసి పనులను అడ్డుకుంటామని స్పష్టం చేశారు. రోడ్డు వెడల్పు పనులు సరిగ్గా చేపట్టకుండా భక్తుల మనోభావాలు దెబ్బతినేలా దేవాలయం పై నుంచి బ్రిడ్జి పనులు చేపడితే ఊరుకునేది లేదని, పనులను అడ్డుకుని తీరుతామన్నారు.


ఆదిబట్ల పోలీస్‌స్టేషన్‌కు నూతనంగా వచ్చిన ఇన్‌స్పెక్టర్ రాఘవేందర్ రెడ్డిని ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఉద్యమకారుల సంఘం అధ్యక్షుడు కొంతం యాగిరెడ్డితోపాటు జెనిగె విష్ణువర్ధన్, దుగ్గాని శ్యామల మర్యాద పూర్వకంగా కలిసి సన్మానిస్తున్న దృశ్యం. (ప్రభాతవార్త, తుర్కయాంజాల్)

## విద్యార్థులు సంస్కారవంతమైన లక్షణాలను అలవర్చుకోవాలి: పారిజాత


శిబిరాన్ని ప్రారంభించి ప్రసంగిస్తున్న చిగిరింత పారిజాత

**సరూర్‌నగర్, ఫిబ్రవరి 29 ప్రభాతవార్త:** విద్యార్థులు సంస్కారవంతమైన లక్షణాలను అలవర్చుకొని భావిభారతపౌరులుగా తయారు కావాలని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి పిలుపునిచ్చారు. తన గ్రామమైన బాలాపూర్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం ఆచార్య రమేష్ గురూజీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సంస్కార వికాస సాధన-యోగ విజ్ఞాన శిబిరం, తల్లిదండ్రులకు, గురువులకు పాద పూజ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడుతూ నిత్య జీవితంలో సంస్కారంతో మెలిగి తల్లిదండ్రులను, గురువులను, పెద్దలను గౌరవించాలని సూచించారు. అదే విధంగా యోగ సాధన చేసి శారీరకంగా మానసికంగా ఉల్లాసంగా ఉండాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంటెస్టెడ్ ఎమ్మెల్సీ గుర్రం చెన్నకేశవరెడ్డి, బడంగ్‌పేట్ కార్పొరేషన్ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ వంగేటి ప్రభాకర్‌రెడ్డి, ఉపాధ్యాయ సంఘం నాయకులు గోవర్ధన్ యాదవ్, మహేందర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, శ్రీ సత్యసాయి సేవా సమితి మీర్‌పేట్ శాఖ ప్రతినిధులు యాదగిరిరావు, రమాదేవి, బ్రిజేష్, చైతన్యకుమార్, భూషణ్ పురోహిత్, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఎన్‌డిపి పనులను త్వరలో పూర్తి చేయాలి: ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

**సరూర్‌నగర్, ఫిబ్రవరి 29 ప్రభాతవార్త:** వర్షాకాలం రాకముందే ఎండా కాలంలోనే బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో అసంపూర్తిగా ఉన్న ఎస్ఎన్‌డిపి నాలా పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని ఎమ్మెల్యే పట్లోళ్ళ సబితాఇంద్రారెడ్డి అధికారులను ఆదేశించారు. గురువారం ఒకటవ డివిజన్ బడంగ్‌పేట్‌లోని వరలక్ష్మీనగర్, సాయిబాలాజీనగర్, సాయికృష్ణ తదితర కాలనీల్లో జరుగుతున్న ఎస్ఎన్‌డిపి నాలా పనులను స్థానిక కార్పొరేటర్ పెద్దబావి శ్రీనివాస్‌రెడ్డితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యమైన ఈ ఎస్ఎన్‌డిపి పనులను చాలా నాణ్యతగా చేయించాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ సూర్లగంటి అర్జున్, మాజీ ఎంపిటిసిలు పెద్దబావి ఆనంద్‌రెడ్డి, సంరెడ్డి వెంకట్‌రెడ్డి, బడంగ్‌పేట్ నాయకుడు భీమిడి జంగారెడ్డి, ఆయా కాలనీలవాసులు పాల్గొన్నారు.

## ఛలో కాళేశ్వరం విజయవంతం చేయాలి

**ఎల్.బి.నగర్, ఫిబ్రవరి 29 ప్రభాతవార్త:** బిఆర్ఎస్ కాళేశ్వర యాత్ర ప్రపంచంలో ఎక్కడలేనివిధంగా లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును అతి తక్కువ సమయంలోనే నిర్మించిన కాళేశ్వరంను కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయాల్లోకి వాడుకోవడం బాధాకరమని మహేశ్వరం నియోజకవర్గ బిఆర్ఎస్ ప్రధానకార్యదర్శి మురుకుంట్ల అరవిందశర్మ అన్నారు. ఆర్.కె.పురం డివిజన్ గ్రీన్‌హిల్స్ కాలనీలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టు అంటే మేడిగడ్డ ఒకటే కాదని పదుల సంఖ్యలో రిజర్వాయర్లు, వేల కిలోమీటర్ల కాలువలు, వందల కిలోమీటర్ల సొరంగాలు, పదుల సంఖ్యలో పంప్ హౌస్ లని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు పాలన మీద దృష్టి పెట్టకుండా బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధిపై వితండవాదానికి దిగుతూ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేక ఇలాంటి నీచ రాజకీయాలకు తెరలేపారని అన్నారు. శుక్రవారం కాళేశ్వర యాత్రను విజయవంతం చేసి కాంగ్రెస్ ప్రభుత్వం కళ్ళు తెరిపిద్దాం అని పిలుపునిచ్చారు.

## ఆస్తి పన్ను బకాయిల మొత్తం వడ్డీపై 90 శాతం మాఫీ: బడంగ్‌పేట్, మీర్‌పేట్ కమీషనర్లు

**సరూర్‌నగర్, ఫిబ్రవరి 29 ప్రభాతవార్త:** 2022-2023 ఆర్థిక సంవత్సరం వరకు చెల్లించాల్సిన ఆస్తి పన్ను బకాయిల మొత్తంపై విధించిన వడ్డీపై ప్రభుత్వం 90 శాతం వడ్డీని మాఫీ చేసిందని మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్‌పేట్, మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ల కమీషనర్లు రఘు, చంద్రశేఖర్‌లు తెలిపారు. ఈ మేరకు గురువారం విడుదల చేసిన వేర్వేరు ప్రకటనల్లో వారు ఈ విషయాన్ని వెల్లడించారు. ఈ సంవత్సరం 2024 మార్చి 31వ తేదీలోపు కేవలం 10 శాతం వడ్డీతోనే ఆస్తి పన్ను బకాయిల మొత్తం చెల్లించే అవకాశాన్ని ప్రభుత్వం కల్పించిందని వారు వివరించారు. ఏక కాలంలో (వన్ టైమ్ స్కీం కింద) బకాయిల మొత్తాన్ని చెల్లించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

## రామంతాపూర్‌లో శివలింగం ప్రతిష్టాపనపై కాలనీ నేతల అభ్యంతరం

**ఉప్పల్, ఫిబ్రవరి 29 ప్రభాతవార్త :** రామంతాపూర్‌లోని శ్రీ రమాసహిత సత్యనారాయణస్వామి ఆలయంలో శివ లింగం ప్రతిష్టాపన విషయంపై వివాదం నెలకొంది. గతంలో ఉన్న శివలింగం కింద పడిపోవడంతో కొత్త శివలింగం ప్రతిష్టించినట్లు కమిటి చైర్మన్ పేర్కొంటుండగా, అధికారుల అనుమతి లేకుండా అక్రమంగా శివలింగం ఏర్పాటు చేశారని ఆలయ పరిరక్షణ సమితి ఆరోపిస్తున్నారు. వివరాలిలా ఉన్నాయి. దేవాలయ ప్రాంగణంలో శ్రీ సత్యనారాయణస్వామి, అంజనేయస్వామి, శివాలయం, షిర్డి సాయిబాబా, సంతోషి మాత, విగ్రహాలతో నిత్యం పూజలు జరుగుతున్నాయి. అయితే ఆలయం బయట ఉన్న శివలింగం శిథిలావస్థకు చేరి కింద పడిపోతుండడంతో బుధవారం ఒక భక్తుడి సహకారంతో కొత్త శివలింగం ఏర్పాటు చేసినట్లు ఆలయ కమిటి చైర్మన్ కోట్ల నరసింహారెడ్డి తెలిపారు. భక్తుల మనోభవాలు దెబ్బతినకుండా తాను చర్యలు తీసుకుంటున్నామని ఆయన తెలిపారు. కొందరు ఆలయ పండితుల మధ్య వివాదం కారణంగా దీనిని కావాలని వివాదాస్పదం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. దీనిపై సత్యనారాయణస్వామి ఆలయ పరిరక్షణ సమితినేతలు కాపర్తి మోహనకృష్ణ, పి.నరసింహారెడ్డి, ఆర్.వి.అప్పారావు, దీటి మల్లయ్య అభ్యంతరం వ్యక్తం చేశారు. అధికారుల అనుమతి లేకుండా శివలింగం ఏర్పాటు చేశారని ఆరోపించారు. దీనిపై దేవాదాయశాఖ అధికారుల దృష్టికి తీసుకుని వస్తామని తెలిపారు. రాత్రి వేళ పూజలు నిర్వహించడం సబబు కాదని దీనిపై అధికారులు విచారణ చేస్తున్నారు.

## కుమ్మరి సంఘం స్మశానవాటిక పనులు వేగవంతం : కార్పొరేటర్ బన్నాల గీత


స్మశానవాటిక పనులు పరిశీలిస్తున్న కార్పొరేటర్ గీత ప్రవీణ్ తదితరులు

**ఉప్పల్, ఫిబ్రవరి 29 ప్రభాతవార్త :** చిలుకానగర్ డివిజన్‌లోని కావేరినగర్ కల్వర్టు దగ్గర కుమ్మరి సంఘం స్మశానవాటిక నిర్మాణ పనులను గురువారం స్థానిక కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ గత ఎన్నికల్లో ఇచ్చిన హామీమేరకు కుమ్మరి సంఘం స్మశానవాటిక నిర్మిస్తున్నట్లు తెలిపారు. పనులు సకాలంలో పూర్తి చేయాలని, పనుల విషయంలో నాణ్యత పాటించాలని సూచించారు. త్వరితగతిన పనులు చేపట్టి పూర్తి చేయాలని కోరారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ దంపతులను కుమ్మరి సంఘం నేతలు సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎఇ రాజ్‌కుమార్, వర్క్ ఇన్‌స్పెక్టర్ కేదార్, బిఆర్ఎస్ నేతలు బన్నాల ప్రవీణ్, ఏదుల కొండల్‌రెడ్డి, కె.జగన్, ఎం.శ్రీనివాస్‌యాదవ్, నారాయణరెడ్డి, శ్యామ్, బాలు, కుమ్మరి సంఘం నాయకులు జి.మల్లేష్, పెంటయ్య, యాదయ్య, అశోక్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## డివిజన్లలో బిఆర్ఎస్ అభివృద్ధే లక్ష్యంగా పని చేయాలి: సబితా ఇంద్రారెడ్డి


బలరామకృష్ణకు ఉత్తర్వులు అందజేస్తున్న సబితారెడ్డి

**సరూర్‌నగర్, ఫిబ్రవరి 29 ప్రభాతవార్త:** మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని డివిజన్లలో బిఆర్ఎస్ పార్టీ అభివృద్ధే ధ్యేయంగా పని చేయాలని మహేశ్వరం ఎమ్మెల్యే పట్లోళ్ళ సబితా ఇంద్రారెడ్డి పిలుపునిచ్చారు. కార్పొరేషన్‌లోని 28వ డివిజన్‌కు బిఆర్ఎస్ అధ్యక్షునిగా నారిన బలరామ కృష్ణను ప్రత్యేకంగా నియమించారు. ఈ మేరకు కార్పొరేషన్ పార్టీ అధ్యక్షుడు అర్కల కామేష్‌రెడ్డిచే నియామకపు ఉత్తర్వులు జారీ చేయించి సదరు ఉత్తర్వులను గురువారం జిల్లెలగూడ దీన్‌దయాళ్‌నగర్ ఆర్‌సిఐ రోడ్డులోని తన క్యాంపు కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా సబితారెడ్డి మాట్లాడుతూ క్షేత్ర స్థాయి నుండి పార్టీని బలోపేతం చేయడానికి అందరినీ కలుపుకుపోవాలని సూచించారు. బిఆర్ఎస్ అభివృద్ధికి కలిసికట్టుగా పని చేయాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ బిఆర్ఎస్ అధ్యక్షుడు అర్కల కామేష్‌రెడ్డి, నాయకులు దీప్‌లాల్ చౌహాన్‌తో పాటు రాజు, నాగరాజు, వీర రాఘవరెడ్డి, లక్ష్మీ సంతోష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్‌నగర్ ఇండ్ల స్థలాలను రెగ్యులరైజ్ చేయాలని స్థానికుల ఆందోళన


నిరసన వ్యక్తం చేస్తున్న సయ్యద్ ఇస్మాయిల్, ఎన్టీఆర్‌నగర్ బస్తీ వాసులు

**ఎల్.బి.నగర్, ఫిబ్రవరి 29 ప్రభాతవార్త:** మహేశ్వరం నియోజవర్గం ఆర్కేపురం డివిజన్ ఎన్టీఆర్‌నగర్‌బస్తీలో నివాసం ఉండే పేదలకు ప్రభుత్వం వెంటనే ఇండ్లను క్రమబద్ధీకరణ చేయాలని ది అర్బన్ హట్స్, స్లమ్ డెవలప్మెంట్ అసోసియేషన్ ట్విన్ సిటీస్ ప్రధాన కార్యదర్శి సయ్యద్ ఇస్మాయిల్ డిమాండ్ చేశారు. ఎన్టీఆర్‌నగర్ చింతచెట్ల వద్ద బస్తీ వాసులతో కలిసి గురువారం ఇండ్లను క్రమబద్ధీరణ చేయాలని డిమాండ్ చేస్తు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్టీఆర్‌నగర్ సర్వేనెంబర్ 9/1లో దాదాపు 45 ఎకరాలలో 1986నుంచి 3వేలకుటుంబాలు నివాసముంటున్నారని తెలిపారు. దశాబ్దాలుగా ఇండ్లపట్టాలను రెగ్యూలర్ చేస్తామని రాజకీయ పార్టీలు హామీలు ఇచ్చి నేటికి నెరవేర్చలేదని బస్తీవాసులు ఆవేదన వ్యక్తం చేశారు. దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న ఎన్టీఆర్‌నగర్ ఇళ్ల క్రమబద్ధీకరణ జరిగే వరకు తమ పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ స్వయంగా ఎన్టీఆర్‌నగర్ వచ్చి ఇళ్ల క్రమబద్ధీకరణ చేస్తానని హామీ అమలు చేయలేదని అన్నారు. ఇప్పటికైన రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పందించి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు ప్రజలకు న్యాయం జరిగేలా ఎన్టీఆర్‌నగర్ ఇండ్ల స్థలాలను వెంటనే రెగ్యులరైజ్ చేయాలని కోరారు. ప్రభుత్వం, ఆదికారులు స్పందించకుంటే త్వరలోనే నగరంలో పెద్దఎత్తున్న ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్‌నగర్ బస్తీ వాసులు సామల చంద్రయ్య, శంకర్‌మహారాజు, పోచయ్య, యాదయ్య, మమ్మద్ అజీమ్, చింతల శోభరాజీ, ఎండి.రియాజ్, సయ్యద్ అజీబాబు, సుజాత, మాదపాట్టి గౌరి, సురేష్, మోసిన్, లక్ష్మి, మేడి పుష్ప, సత్తమ్మ, సహినబేగం, నకిరేకంటి శారద తదితరులు పాల్గొన్నారు.

## మేరు కులస్థులకు రాజకీయంగా గుర్తింపు కల్పించాలి : పోల్కం శ్రీనివాస్


కుట్టుమిషన్లను పంపిణీ చేస్తున్న పోల్కం శ్రీనివాస్ తదితరులు

**మలక్‌పేట, ఫిబ్రవరి 29 ప్రభాతవార్త:** మేరు కులస్థులను ఆర్థికంగా, రాజకీయంగా గుర్తింపు కల్పించాలని రాష్ట్ర కాంగ్రెస్ ఓబిసి సెల్ సీనియర్ జనరల్ సెక్రటరీ పోల్కం శ్రీనివాస్ పేర్కొన్నారు. టైలర్స్ డేని పురస్కరించుకుని తెలంగాణ రాష్ట్ర మేరు సంఘంలో నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి పలువురికి కుట్టు మిషన్లను అందజేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలో మేరుకు కులస్తులకోసం మేరు ఫెడరేషన్ ఏర్పాటు చేయాలని ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క దృష్టికి తీసుకువచ్చామని, మేరు సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో వాడపల్లి యాదవ్, యాదగిరి, నరసింహస్వామి, కొత్తకొండ శ్రీను, రేణిగుంట్ల వేణు, కుట్టు మిషన్ల దాత మునగాల రాము, పురుషోత్తమ రావు తదితరులు పాల్గొన్నారు.

## పన్నులు చెల్లించి మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించాలి : కమిషనర్

**తుర్కయాంజాల్, ఫిబ్రవరి 29 ప్రభాతవార్త:** తుర్కయంజాల్ మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించాలని మున్సిపాలిటీ కమిషనర్ సత్యానారాయణరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర ్భగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆస్తి పన్ను వడ్డీపై 90% రాయితీ ఇవ్వాలని నిర్ణయించింది. 2022-2023 ఆర్థిక సంవత్సరంవరకు ఉన్న పన్ను బకాయిలపై వడ్డీ 90% మాఫీ చేస్తూ ఉత్తర్వులు జారీచేసింది. 2022-23 సంవత్సరం నాటికి ఆస్తి పన్ను పూర్తిగా బకాయి ఉండి చెల్లించే వారికి మాత్రమే 90% రాయితీ అమలు అవుతుంది. 2023 ఆర్థిక సంవత్సర బకాయిలను వడ్డీతో సహ ప్రస్తుత ఆర్థిక సంవత్సర ములో ఎవరైనా చెల్లించిన పక్షంలో 90% శాతం వడ్డీ రాయితీ మొత్తాన్ని తరువాత చెల్లించవలసిన ఆస్తి పన్నులో సర్దుబాటు చేస్తామని ఉత్తర్వులలో పేర్కొన్నారు.


రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడిగా నియమితులైన డాక్టర్ చిన్నారెడ్డికి శుభాకాంక్షలు తెలియజేస్తున్న టిపిసిసి కార్యదర్శి కోట్ల శ్రీనివాస్, మామిడి కృష్ణకుమార్, యువజన కాంగ్రెస్ నాయకులు కోట్ల లడ్డు పటేల్ తదితరులు (ప్రభాతవార్త, సైదాబాద్)